పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసం



**వి.ఆర్.పురం పెన్.పవర్.జులై.9:** మండలంలోని రేఖపల్లి జంక్షన్,వద్దగురువారం ట్రాక్టర్ అదుపు తప్పడంతో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. డైవర్,ట్రాక్టర్,నుజంక్షన్,లోమలుపుతిరుగుతున్న సమయంలోట్రాక్టర్,అదుపుతప్పి,రహదారిపక్కన పార్క్,చేసి ఉన్న మూడు మోటార్,సైకిళ్లను ఢీకొట్టి,సమీపంలోని ఓ దుకాణంలోకి దూసుకెళ్లడంజరిగింది.జరిగినఘటనలో ఎలాంటి,ప్రాణనష్టంజరగలేదు.అక్కడఉన్న ప్రజలు భయా ఆదోళనకు,గురి అయ్యారు.మూడు ద్విచక్ర వాహనాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి.దుకాణానికి కూడా స్వల్ప నష్టం జరిగినట్లు సమాచారం,ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల ఉన్న స్థానికులు అక్కడికి చేరుకుని పరిస్థితి ని పరిశీలించారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరా లుతెలియాల్సిఉంది.ట్రాక్టర్ అదుపు తప్పడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారని,సమాచారం

# అద్వాన స్థితిలో గంగవరం--కుసుమరాయి -కొమరవరం రహదారి





- వర్షం పడితే ప్రయాణమే ప్రమాదం..
- వెంటనే రహదారి నిర్మించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**గంగవరం, పెన్ పవర్, జూలై 9:** పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రం నుంచి కుసుమరాయి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా రహదారిపై భారీగా నీరు నిల్వ ఉండటంతో ప్రయాణం మరింత కష్టసాధ్యంగా మారిందని వాపోతున్నారు.రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండిపోవడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలు తరచూ జారిపడి ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ రహదారి గంగవరం మండలంలోని పలు గ్రామాలకు ప్రధాన రవాణా మార్గంగా ఉండటంతో ప్రతిరోజూ గిరిజనులు ప్రయాణిస్తుంటారు. అయితే రహదారి దెబ్బతిన్నప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రయాణిస్తున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని పరిశీలించి నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను అత్యవసరంగా గుర్తించి గంగవరం--కుసుమరాయి – కొమరవరం రహదారిని అభివృద్ధి చేస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పాము కాటుకు గురై నాలుగు రోజులు మృత్యువుతో పోరాడి ఓడింది



- పాము కాటుతో 18 ఏళ్ల సూట్రు సమ్మక్క ప్రియా మృతి
- అధికారుల నిర్లక్ష్యంపై ఆదివాసి గిరిజన సంఘం ఆగ్రహం

**కూనవరం,పెన్ పవర్,జూలై9.** కొండలపై జీవిస్తున్న కొండ రెడ్డి కుటుంబానికి చెందిన సూట్రు లక్ష్మణ్ రెడ్డి కూతురు సమ్మక్క ప్రియా(18) పాముకాటుకు గురై నాలుగు రోజులు మృత్యువుతో పోరాడి ఓడిందని సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య అన్నారు.ఆయన మాట్లాడుతూ కూటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీటీజీ (ప్రత్యేకంగా వెనుకబడిన గిరిజన తెగ) కార్మన్‌కొండ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ఈ నెల 6న అర్ధరాత్రి పాము కాటుకు గురైన సమ్మక్క ప్రియాను గ్రామస్థులు నాలుగు కొండలు దాటుకుంటూ డోలి కట్టి 8కిలో మీటర్లు మోసుకొని కూటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.అక్కడి నుంచి భద్రాచలం,అనంతరం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడంతో వైద్యం అందడంలో తీవ్ర జాప్యం జరిగి ఆమె ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం,రహదారి సౌకర్యాల లేమికి నిదర్శనమని ఆయన అన్నారు.ఆదివాసి ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు,అత్యవసర వైద్య సేవలు లేకపోవడం వల్ల అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం ప్రకటించాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే పీవీటీజీ గ్రామాలకు రాకపోకలకు అనువైన రహదారులు,108 అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.








# వరద బాధితురాలికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అండ

**చింతూరు, పెన్ పవర్, జూలై 9:** కల్లేరు గ్రామానికి చెందిన కారం బజారమ్మ ఇటీవల సంభవించిన వరదల కారణంగా నివాస గృహాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం.డి. జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో ఆమెకు అండగా నిలిచారు. బాధితురాలి ఇంటి పునర్నిర్మాణానికి అవసరమైన రేకులు, ఇనుప పైపులను అందజేసి సహాయం చేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబాలు తిరిగి సాధారణ జీవితంలోకి రావడానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. జమాల్ ఖాన్ అందించిన సహాయానికి కారం బజారమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు రియాజ్, మార్కెట్ కమిటీ సభ్యుడు సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నగర పీఎంపీల నూతన కార్య వర్గం ఏర్పాటు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 9 :** సభ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి అప్పగించిన కార్యాన్ని ప్రభావంతమైన మార్గం లో చేసి ఆచరించినవాడే నాయకుడని రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు పేర్కొన్నారు.కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ (ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సర్వసభ్య సమావేశం,కార్యవర్గ ఎన్నికలు గురువారం జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా హాజరైన తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాలకు ప్రాథమికంగా వైద్య సేవలు అందించేది పీఎంపీలేనని, ముఖ్యంగా రోగులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా మెరుగైన ప్రాథమిక వైద్యాన్ని అందించాలని అన్నారు, ఈ సమావేశంలో పల్స్ హాస్పిటల్ గుండె వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్,డాక్టర్ సాజిత్ కిషన్,డాక్టర్ కె వంశీ కృష్ణంరాజులు హాజరై గుండెకు సంబంధించిన వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చినప్పుడు చేయు ప్రాథమిక చికిత్స గురించి వివరించారు.అనంతరం నూతన కమిటీ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో నూతన కమిటీ అధ్యక్షునిగా అబ్దుల్ రహమాన్ ఖాన్, కార్యదర్శిగా మట్టా రమేష్, కోశాధికారిగా కోల లక్ష్మీనారాయణ లు ఎన్నికయ్యారు. రాజమండ్రి అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారి లను జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్నిప్రసాద్ బాబు, ఎ సురేష్ బాబు, సుంకర శ్రీనివాస్ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తడి--పొడి చెత్తతో ఎరువుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలి

పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:** ప్రతి గ్రామ పంచాయతీలో సేకరించే తడి, పొడి చెత్తను శాస్త్రీయంగా నిర్వహించి కంపోస్ట్ ఎరువులుగా తయారు చేస్తే పంచాయతీలకు ఆదాయం సమకూరడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు.గురువారం రంపచోడవరంలోని డంపింగ్ యార్డ్, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి కంపోస్ట్ ఎరువుగా తయారు చేస్తే ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు వాటిని కొనుగోలు చేస్తారని తెలిపారు. దీంతో పంచాయతీలకు ఆదాయ వనరులు పెరుగుతాయని పేర్కొన్నారు.డంపింగ్ యార్డుల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రత చర్యలు చేపట్టాలని, దుర్వాసన, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నుంచి సంపద సృష్టించే అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యర్థాల శుద్ధి, కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, నిల్వ, పారిశుద్ధ్య చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అష్రఫ్ అలీ, డీఈఓ జి. శ్రీరామ్ మూర్తి, ఈఈ ఐ. శ్రీనివాసరావు, తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, డీఎల్‌పీవో రాధాకృష్ణ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో

# జూలై 17న ముఖ్యమంత్రి రంపచోడవరం పర్యటన

- అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి
- కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:** ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రంపచోడవరం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాలను సందర్శించిన కలెక్టర్ కార్యక్రమ వేదిక, అతిథుల ఆసన వ్యవస్థ, విద్యార్థులు, తల్లిదండ్రులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "తల్లికి వందనం" మరియు "మెగా పేరెంట్స్ మీటింగ్" కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 17న రంపచోడవరం రానున్నట్లు తెలిపారు. పోలవరం జిల్లా ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారిగా జిల్లాకు వస్తున్నందున ఈ పర్యటనను విజయవంతం చేయడం అన్ని శాఖల బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, కూర్చునే ఏర్పాట్లు తదితర అన్ని సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు--భవనాలు, విద్యుత్, వైద్య ఆరోగ్య, గ్రామీణ తాగునీటి శాఖలతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక అనుమతులు వచ్చిన వెంటనే వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, రంపచోడవరం ఉపవిభాగ పోలీసు అధికారి అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, తహసీల్దార్ సి.హెచ్. బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, పలు శాఖల ఇంజనీర్లు ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా నాణ్యమైన బోధన అందించాలి

- పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠాలు పూర్తిగా అర్థమయ్యేలా అవసరమైతే ఒకటికి రెండుసార్లు బోధించి నాణ్యమైన విద్య అందించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.గురువారం రంపచోడవరంలోని ప్రభుత్వ హైస్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సంఖ్య, బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నాయా అని ఆరా తీశారు.అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు, యూనిఫాంల పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ విద్యార్థులకు వేడివేడిగా, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పదో తరగతిలో ప్రతి ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కనివాడ, వేజువాడ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "నెలకు ఒక నియోజకవర్గం -- ఒక గ్రామం" కార్యక్రమంలో భాగంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ శుక్రవారం (జూలై 10) గుర్తేడు మండలంలోని కనివాడ, వేజువాడ గ్రామాల్లో పర్యటించనున్నారు.

ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. అలాగే గ్రామస్తులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.ఈ పర్యటనలో ఆయా శాఖల అధికారులు పాల్గొననున్నారు.


# అమరావతి ఛాంపియన్‌షిప్--2026 యువతకు సువర్ణావకాశం

**జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూలై 9:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026 యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి భవిష్యత్ ఛాంపియన్లుగా తీర్చిదిద్దే గొప్ప వేదికగా నిలుస్తుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు.గురువారం నిర్వహించిన కార్యక్రమంలో అమరావతి ఛాంపియన్‌షిప్--2026 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఈ ఛాంపియన్‌షిప్ ఉత్తమ అవకాశమని తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుభావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన బాలబాలికలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అండర్--17 బాలురు, బాలికలు, అండర్--23 యువకులు, యువతులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, యోగా తదితర 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జూలై 17 నుంచి నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభమై ఆగస్టు 26 నాటికి వివిధ దశల్లో పూర్తవుతాయని, అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న విజేతలకు మొత్తం రూ.91.90 లక్షల నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.

ఛాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, సీపీఓ వెంకట్రావు, ఆర్టీసీ డీఎం మార్గరెట్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,తహసీల్దార్ సీహెచ్. బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, జిల్లా క్రీడా అధికారి కె. పోతురాజు, పీడీ తిరుపతి, సీఎంఓ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.




# చింత చెట్టు వల్ల పొంచి ఉన్న ప్రమాదం



- ప్రాణ ఆస్తి నష్టం జరగక ముందే చెట్టును తొలగించండి
- పిడిఓ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు ఉద్యోగులు

**వై రామవరం, పెన్ పవర్, జూలై 9 :** చవిటి దిబ్బలు గ్రామంలో ప్రభుత్వ భవనాల మధ్యలో ఉన్న పురాతన కాలంనాటి చింతచెట్టు వల్ల ప్రమాదం పొంచి ఉందని ఉద్యోగులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చవిటి దిబ్బల గ్రామంలో లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఏఎన్ఎం సబ్ సెంటర్లు ఉన్నాయని, వీటి మధ్యలో రహదారి ప్రక్కన పురాతన కాలం నాటి చింత చెట్టు ప్రమాదభరితంగా ఉందని తెలిపారు. వర్షాకాలంలో వర్షాలకు గాలులకు కూలిపోతే అనుకోని ప్రమాదం సంభవించే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమయంలో ఈ పరిస్థితి జరిగితే ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు ఉన్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై



పంచాయతీ అభివృద్ధి అధికారి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఉద్యోగులు, గ్రామస్తులు తెలిపారు. చింత చెట్టు తొలగించే విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని వీరు కోరుచున్నారు.

# సీజ్ చేసిన షాపు నుండి అక్రమంగా యూరియా బస్తాలు తరలింపు

## జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ షాప్ పై సెక్షన్ 6ఏ కేసు



**కూనవరం,పెన్ పవర్,జూలై9.** జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణం నుండి యూరియా బస్తాలను అక్రమంగా తరలిస్తున్నారని తాసిల్దార్ ధర్మేందర్ కు సమాచారం రావడంతో రైడ్ చేసి పట్టుకున్నారు.కూనవరం మండలంలోని పోచవరం కాలనీ నందు ఉన్న జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ గతంలో కూడా యూరియా బస్తాలను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని



షాపును సీజ్ చేయడం జరిగింది.సీజ్ చేసిన షాప్ నుండి అక్రమంగా యూరియా బస్తాలను తరలిస్తుండడంతో స్థానికుల సమాచారంతో తాసిల్దార్ ధర్మేందర్,వ్యవసాయ అధికారి దేవి,రెవెన్యూ సిబ్బంది రెండు ట్రాక్టర్ లో ఉన్న 79 యూరియా బస్తాలను,జ్ఞాన శక్తి ఫెర్టిలైజర్స్ షాపు నందు నిల్వ ఉన్న 92 బస్తాలు మొత్తం 171 బస్తాలను సేఫ్ కస్టడీ నిమిత్తం పిఎసిసిఎస్ (సొసైటీ)బోర్డ్ నందు భద్రపరిచామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.యూరియా బస్తాలను తరలించిన రెండు ట్రాక్టర్లను తాసిల్దార్ కార్యాలయం ఉంచడం జరిగిందని అన్నారు.యూరియా బస్తాలను అక్రమంగా తరలించిన జ్ఞానశక్తి ఫెర్టిలైజర్స్ షాప్ పై సెక్షన్6ఏ కేసు బుక్ చేసి 24 గంటల లోపు పోలవరం జిల్లా కలెక్టర్ సమక్షంలో ఉంచడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి దేవి అన్నారు. స్థానిక రైతులు సీజ్ చేసిన షాప్ నుండి యూరియా బస్తాలను ఎలా తరలిస్తున్నారని,గతంలోఅక్రమంగా తరలించిన బస్తాల పై ఎంక్వయిరీ చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.షాపును సీజ్ చేశారని తెలియక రైతులు ముందస్తుగా వ్యవసాయానికి యూరియా బస్తాలను కొనుగోలు చేస్తున్నారు.అమాయక రైతులను షాపు యజమాని మోసం చేయడం నేరం.రైతుల ట్రాక్టర్లను కార్యాలయాల వద్ద ఉంచడం, రైతులను కార్యాలయం చుట్టూ తిప్పడం సంబంధిత అధికారులకు ఇది న్యాయం కాదు.షాపు యజమానిపై చర్యలు తీసుకొని, రైతులను,వారి ట్రాక్టర్లను వదిలేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# వచ్చేఎన్నికల్లో కాపు సీఎం అభ్యర్థిగా పార్టీలు ప్రకటించాలి



- కాంగ్రెస్ ని గెలిపిస్తే దళిత క్రైస్తవులకు ఎస్ సీ హోదా కల్పిస్తాం
- అయోధ్య రామాలయం దోపిడీ పై సిబిఐ విచారణ జరిపాలి
- మీడియా సమావేశంలో మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 9**
దేశంలో , రాష్ట్రంలో రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గి కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్నికల్లో కాపు అభ్యర్థి ని సీఎంగా ప్రకటిస్తామని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు. మీడియా సమావేశంలో గురువారం మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాపు వర్గానికి ముఖ్య మంత్రి పదవి దక్కేలా కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆయన అన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సీఎం ఇప్పటివరకు కాలేదన్నారు. అయోధ్య రామాలయ వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐతో విచారణ జరిపించాలని చింత మోహన్ డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేస్తూనే, ఇతరులు విదేశాలకు వెళ్లొద్దని చెప్పడం విరుద్ధ ధోరణిగా ఉందన్నారు. గాజాలో చిన్నారులు సహా వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రపంచ దేశాలు స్పందిస్తుంటే, మోడీ మాత్రం మౌనం పాటించడం సరి కాదని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని సీఎం నారా చంద్రబాబు చెబుతున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఆ స్థాయి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. 19 సంవత్సరాల ముఖ్యమంత్రి పదవీకాలంలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు.న్యాయవ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అందరికీ సమాన న్యాయం జరగాలన్నారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో పోలీసుల వ్యవహార శైలిపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలను సహనంతో స్వీకరించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.దళిత క్రైస్తవుల సమస్యను ప్రస్తావిస్తూ, వారికి ఎస్సీ హోదా కల్పించాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత క్రైస్తవులకు న్యాయం చేసేలా రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.2029 ఎన్నికల నాటికి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులు చోటుచేసు కుంటాయని ఆయన అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతోందని, ఆంధ్రప్ర దేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గి కాంగ్రెస్ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవహారంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలపై సీబీఐతో పాటు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు చేస్తూనే, ఇతరులు విదేశాలకు వెళ్లొద్దని చెప్పడం విరుద్ధ ధోరణిగా ఉందన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 9;** డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణ యుగం లాంటిదని పి అంకంపాలెం మాజీ సర్పంచ్ కొరస వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి పీ అంకంపాలెంలో స్వర్గీయ వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేక నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విగ్రహం వద్ద బాణాచంచా నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులకు పుస్తకాలు ,పెన్నులు, కేకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలకాల బాబు, ఆకుల రవి, మనికే సత్తిబాబు, బొంతు వెంకట్, గ్రామ పెద్దలు ములకాల పెద్ద లక్ష్మయ్య, మూలకాల జగ్గారావు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

